# దేవుడి కోపం లేక విధి నిర్ణయం అను ఒకే ఒక సూది మందు కథ

ట్రంకు రోడ్డుకు నాలుగు మైళ్ళ ఎడంగా, రైలు కట్టకు వ డు ఆమడల దూరంగా, నవ నాగరికను సంతరించుకున్న చిన్న తరహా పట్టణానికి రెండు కోసుల అవతలగా ఆ గ్రామం వుంది! ప్రస్తుత కాలం గ్రామాలకుండే హంగులన్నీ ఆ వూరికీ వున్నాయి!

ఊళ్ళోకి ప్రవేశిస్తూనే వున్న పెద్ద వేపమాను మీద అన్ని రాజకీయ పార్టీల జండాలు వున్నాయి. క్రితంసారి ఎన్నికలలో గెలిచిన ఎమ్మెల్యే ఆ వూరిని మరిచి పోయినా; ఆ వూరు మాత్రం అతన్ని మరువ లేదనటానికి చిహ్నంగా బెల్లులు వూడిన గోడల నిండా అంసి పోయిన ఎన్నికల గుర్తులింకా అలాగే ఉన్నాయి!

మేస్టరు నిద్ర పోవటానికి ఊరు చివరలో హైస్కూలు వుంది! ఎరువుల బస్తాల్ని బ్లాకులో అమ్మి బాగుపడటానికి ఊరు మధ్యలో ఒక పరపతి సంఘం వుంది!

సంత నాడు పశువుల్ని కడగటానికో మంచినీళ్ళ చెరువు, విరాళాలను సాహా చేయటానికి ఒక పుస్తక భాండాగారం ఎదురెదురుగా వున్నాయి!

ఊరిలోని జనాభాను తగ్గించటానికో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల సంఖ్యను పెంచటానికో కృత్రిమ పశు సంపర్క కేంద్రం పక్క పక్కనే వున్నాయి!!

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మందులు తినెయ్యటానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక డాక్టరున్నాడు. ఆయనతో సరసాలాడ్డానికో నర్సుంది! ఉచితంగా వస్తున్న 'నిరోధ్'లతో బుడగలు ఊదుకొని ఆడుకోటానికి ఆ నర్సుకో నాలుగేళ్ళ కూతురుంది! రాత్రిపూట చిత్తుగా తాగి, ఇంటికొచ్చి తన్ని డబ్బులు లాక్కు పోటానికి ఆ నర్సుకో ముప్ఫయేళ్ళ మళయాళీ మొగుడున్నాడు! మొగుడు తంతాడనే భయంచేతనే నర్సు రాత్రిపూట సాధారణంగా తన ఇంటికి వెళ్ళదు!! ఆవిడ హాస్పిటల్లో లేని సమయమంతా ఆ ఊరి మునసబుగారింట్లోనే వుంటుందని ఊరి కుర్రకారంతా అంటారు! ఆ ఊరి కుర్రకారంతా ఒట్టి చెవల వెధవలని మున్సబుగారంటారు!

ఒకానొక రోజున – మధ్యాహ్న సమయంలో – ఆ వూరి మునసబుగారు ఆ వూళ్ళో లేనపుడు – నర్సు హాస్పిటల్లో డాక్టర్ గారితో సరసాలాడుతున్నపుడు—

"—ఓ లమ్మో! గోరం జరిగి పోనాది! నా రాజు నా కన్నేయం చేయిస్నినాడు! అది రకతం కాదుబాబోయ్! వారదే!! బుర్రకి పెద్ద బొక్కడి పోనాది! డాట్రు బాబూ నువ్వే కాపాడాల! తండ్రీ నువ్వే గచ్చించాల!—"

కేకలులాటి గోల విని, గోల లాంటి ఏడుపువిని; ఏడుపులాటి నాదం ఇంకేదో విని విని నర్సూ, డాక్టరూ తుళ్ళిపడి గదిలోంచి అవతలకు చూస్తే—

అవతల—

దెయ్యం కన్పించలేదు!

భూతం కన్పించలేదు! రాక్షసి కన్పించలేదు!!

రాజమ్మ కన్పించింది!

రాజమ్మ ముఖం అతి దైన్యంగా వుంది. ఏడుపుతో ఆమె కళ్ళు ఎర్రబారి వున్నాయి. ముడి విడిపోయిన జుట్టు చిందర వందరగా భుజాల మీదనుండి వెనుకకు జారిపోయి వుంది! ఆయాసంతో, ఆవేదనతో ఆమె వక్షం ఎగిరెగిరి పడుతోంది. ఆమెలోని భయానికీ, బాధకూ, తట్టుకోని ఆమె గుండెల మీద నిలవలేని చీర అస్తవ్యస్తంగా నడుం నుండి భుజాల మీదకు సర్దుకుంది!

డాక్టరు సారధి రాజమ్మను చూడగానే నర్సును ప్రక్కకు తోసేసి లేచి నిలబడ్డాడు. నిలబడ్డాక ఆలస్యం చేయకుండా ఒక్క అంగలో గదిదాటి బయట వరండాలోకి వచ్చేడు. బయట వరండాలోకి రాకముందే రాజమ్మను గట్టిగా కసిరేడు!

"ష్! ఏమిటా ఏడుపు? అసలేం జరిగింది?" అన్నాడు చికాకుగా ముఖం పెట్టి.

నర్సు గబగబా చీర సర్దుకొని, జాకెట్టు ముడి సుతారంగాబిగించుకొని, ఆత్రంగా ముఖం మార్చుకొని రాజమ్మకి ఏం జరిగిందో తెల్సుకోవాలనే తహతహతో బయటకు వచ్చి డాక్టరును అనుకొని నిలబడింది! తరువాత రాజమ్మ ముఖంలోకీ, సారధి ముఖంలోకీ, చూపులు మార్చి మార్చి ఆత్రంగా చూసింది.

సారధి గట్టిగా కసరటంతో ఏడుపు

"మనుషుల్ని బ్రతికించి ప్రాణంపోసే డాక్టర్ని దేవుడనే పిలుస్తారు చాలామంది. డబ్బు ఆశకు పొంగిపోయి బాధ్యతను సక్రమంగా నిర్వహించని యీ 'దేవుడి' పనులు చూసి నిజం 'దేవుడికి' కోపం రాదూమరి."

ద్విభాష్యం రాజేశ్వరరావు

మా నేసింది రాజమ్మ! ముక్కు గట్టి చీదుకొని, ఏడుపు దిగమింగుకుంటు "నా మా రాజుకి అన్యాయం జ పోనాది..." అని ఇంకా చెప్ప బోతే వుంటే 'గయ్యి' మని శబ్దం చే ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఒక జీ వచ్చి ఆగింది. జీపులోంచి ఆ వ ప్రెసిడెంటు తిరపతయ్యగారు హ వుడిగా దిగేరు.

తిరపతయ్యకు వయసు నలభై ఏ వుంటుంది! అతనికి ఆ వూళ్ళో ముప్ఫ మూడేళ్ళ రంభలాంటి పెళ్ళాం, ప్రక పట్నంలో ముప్ఫయి ఎనిమిదేళ్ళ కొ లాంటి ముండ వున్నారు. (వయసు వరుసగా పెళ్ళానివీ, ముండవీ క రంభవీ, కోతిదీ కాదని గమనించాలి!

తిరపతయ్య బాగా డబ్బున్న వా! అతనికి డబ్బుందని చెప్పటానికి వేళ రాళ్ళ ఉంగరాలూ, రవ్వల ఉంగరా లేవు! మెడలో పులిగోరు పతకా, మొలలో బంగారపు మొలతాళ్ళు లే! నెత్తి మీద ఖద్దరు టోపీ లేదు! కా కింద మొసలి చర్మం పాదరక్షలు లే!

ఇవేమీ లేకపోయినా అతనికి బా ఆస్తివుందని చెప్పటానికి ఆ వూ మూడు భవంతులు చాలు! ఊరవ వున్న ఇరవై ఎకరాల కొబ్బరి తో చాలు! ఊరికి దూరంగా, కాలవకి రగా వున్న అరవై ఎకరాల మా చాలు! అవేమీ చాలక పోతే పట లోని జనపనార మిల్లులో వున్న క్విటీ షేర్లు' చాలు!!

తిరపతయ్య నల్లగా మెరడ వున్నా, అతని వున్న డబ్బు చేత ని ముఖం ఎప్పుడూ కళకళలాడు వుంటుంది. అతని కళ్ళు తాగిన ఎర్రగానూ, తాగనపుడు ప్రకాశవం గానూ వుంటాయి!

అయితే, ఇప్పుడు - జీపులోంచి నపుడు అతని కళ్ళు ఎర్రగానూ వు! ప్రకాశవంతంగానూ లేవు!! పాలిపో జీవం లేనట్లున్నాయి! భయా కీ బాధకూ లొంగిపోయినట్లున్నా! పులి తరుముకొచ్చిన లేడికళ్ళు తీసి కించినట్టు అతి బెదురుగా వున్నా

"హమ్మయ్య! నువ్వున్నావు కద; పట్నం వెళ్ళిపోయినావేమోనని కంగారుపడ్డాను—" అంటూ మెల్లెక్కి వరండా మీదకు వచ్చి దీర్ఘంగా ఊపిరి పీల్చుకున్నాడు తిరపతయ్య. తరువాత డాక్టరుకు కాస్త దగ్గరకు వచ్చి "మా రెండో యెదవ మళ్ళీ కారు గుద్దించేసినాడు—" అని ఆయాసం వలన మాటలు ఆపేడు. "మీరిలా కుర్చీలో కూర్చొని రెండు నిమిషాలు రెస్టు తీసుకోండి!" అన్నాడు డాక్టరు సారథి తిరపతయ్యను కుర్చీలో కూర్చోబెడుతూ. తిరపతయ్య కుర్చీలో కూలబడ్డాడు! కాని రెండు నిమిషాలు రెస్టు మాత్రం తీసుకోలేదు! తన రెండో కొడుకుని ఎన్ని బూతులు తిట్టగలడో అన్నీ తిట్టేడు. తరువాత 'జరిగిపోయిన ఏక్సిడెంటు' గుర్తుకొచ్చి కళ్ళనీళ్ళు పెట్టేసుకున్నాడు. "డాక్టరు బాబూ! మావోడు, ఈ రాజమ్మ మొగుడు బండిమీద వస్తుంటే కారు గుద్దించేసినాడు. తరువాత బెగిలిపోయి రోడ్డు పక్కని మర్రి చెట్టుకి పెట్టేసినాడు. ఇద్దరికీ తెలివి లేకుండా దెబ్బలు తగిలీసినాయి" అంటుంటే ఆవరణలో ఆగి బండిలోంచి రాజమ్మ మొగుణ్ణీ, తిరుపతయ్య కొడుకునీ భుజాల మీద మోసుకొచ్చి వరండాలోని బల్లల మీద పడుకోబెట్టారు బండివాళ్ళు!

కొడుకును ఆ స్థితిలో చూడగానే మళ్ళీ డీలా పడిపోయాడు తిరపతయ్య!

"డాక్టరు బాబూ! నీకు ఎంత ఫీజు కావలిస్తే అంతిచ్చుకుంటాను. నా ఆస్తిలో సగం వాటా కావాలన్నా రాసిస్తాను. నా కొడుకును నువ్వే బతికించాల." అంటో సారథి రెండు చేతులూ పట్టుకున్నాడు, అవే కాళ్ళన్నట్లు!!

చెప్పవలసినదంతా తిరపతయ్య బాబే చెప్పేసేడు కనక, తను ఏడవటం తప్ప ఇంక చేసేది వేరే ఏమీ లేనట్టు రాజమ్మ మళ్ళీ ఏడుపు ప్రారంభించింది.

డాక్టరు మళ్ళీ రాజమ్మని కసురుదామనుకున్నాడు కాని ఈసారి ఆపని తిరపతయ్య చెయ్యటం వలన తను ఊరుకున్నాడు. "రాజమ్మా! ఊం కాకి గోల చెయ్యక! నీ మొగుడికి ఎంత డబ్బయినా నేను కరుసుపెట్టి బాగు చేయిస్తాను. ఆడి పేణానికి డాట్రుబాబు పేణం అడ్డేస్తాడు అవసరమొస్తే..." అంటూ మందలిస్తున్నట్టు చికాకు పడుతూ, చికాకుపడుతున్నట్టు ఆశ పెడుతూ, ఆశ పెడుతున్నట్టు అనునయించే ప్రయత్నం చేసేడు తిరపతయ్య! తరువాత జేబులోంచి మూడు పదిరూపాయల కాగితాలు తీసి రాజమ్మ చేతిలో పెడుతూ "అందాకా ఇవి వుంచు, కరుసులికి పనికొస్తాయి. వారంరోజులు పోయాక డబ్బు కావలిస్తే మళ్ళీ అడుగు" అంటూ రాజమ్మతో మంతనాలు సాగించేడు. ఏడుస్తూనే రాజమ్మ ఆ డబ్బు తీసుకొని భద్రంగా కొంగున ముడేసుకుంది.

"ఇంక మరేడక!" అంటూ మళ్ళీ మందలించేడు 'డబ్బు కొంగున కట్టుకున్నాక నువ్వు ఏడిచే హక్కు పోగొట్టుకున్నావ్!' అన్న అర్థం మాటల్లో స్ఫురించేటట్టు.

డాక్టరు సారథి సెట్ తీసుకొని బల్ల దగ్గరకు నడిచేడు. నర్సుకూడా వయ్యారంగా అతణ్ణి అనుసరించింది. పేషెంట్లు ఇద్దరికీ ఒంటిమీదున్న బట్టల్ని వదులు చేసింది. తిరపతయ్య కొడుకు ముఖం రక్తంతో అద్దితీసిన బంగాళా దుంపలా వుంది. రాజమ్మ మొగుడిముఖం రక్తంతో అద్దకుండా అక్కడక్కడ గాట్లు పెట్టిన బీట్ రూట్ దుంపలా తయారయింది. ఇద్దరికీ తలమీద గాయాలు కూడా బలంగానే తగిలాయి. ఒంటిమీద స్పృహ ఇద్దరికీ లేదు.

"నర్స్! గాయాలన్నీ ముందు క్లీన్ చెయ్యి" అన్నాడు సారథి. నర్స్ హడావుడి నటిస్తూ ముందుకి పడిపోతున్నట్టు నడిచి సారథిని రాసుకుంటూ 'డిస్పెన్సింగ్ రూము' వైపు కదిలిపోయింది.

తిరుపతయ్య ఆత్రంగా డాక్టరు ముఖంలోకి చూస్తూ "డాట్రుబాబూ! మరేంపర్లేదుకద!" అన్నాడు అనుమానంగా. అతని ముఖంలోని ఆవగింజపాటి ధైర్యంకూడా దిగజారిపోయి ఏడవటమే ఆఖరుగా తయారయింది.

"ఫరవాలేదు! నేను చేయగలిగినదంతా తప్పక చేస్తాను! వీళ్ళిద్దరికీ ముందు తెలివి రావాలి! ఇదే స్థితిలో ఎక్కువసేపు వుండిపోతే ప్రమాదం! వీళ్ళకి తెలివి



రావాలంటే ఇంజక్షన్లు ఇవాలి! ఆ మందు మనవూళ్ళో దొరకదు! పట్నం వెళ్ళి అరగంటలో తీసుకురావాలి!" అంటూ తిరపతయ్యావేపు చూశేడు. అరగంట దాటితే వీళ్ళిద్దరూ ఒకరని చెప్పనట్లు చెప్పేడు! అరగంట దాటితే నీ ఆస్తిలో సగం కాదుకదా, నీ ఆస్తిలో మూడువంతులు ఇచ్చినా బతికించటం నావల్లకాదు అన్నట్లు చెప్పేడు!

అరగంట దాటిపోతే మూడు మేడలు, ఇరవై ఎకరాల కొబ్బరితోట, అరవై ఎకరాల కాలవకింద మాగాణీ, జనపనార మిల్లులోని 'ఈక్విటీ షేర్లు; ఇవే కాకుండా నువ్వు దాచుకున్న తెల్లధనం నల్లధనం నీ రెండోకొడుకుమూడో కారు గుద్దించేసిన ఫియట్ కారు ఇవన్నీ కలిపి నాకిచ్చేసినా నేను చేయగలిగేదేమీ వుండదన్నంత దృఢంగా కూడా చెప్పేడు!!

తిరపతయ్యకు ఇంత దృఢంగా విషయం అర్థంకాకపోయినా ఆ ఇంజెక్షనుమాత్రం ఇప్పుడు చాలా అవుసరమని మాత్రం అర్థమయింది. "డాక్టరుబాబూ! అరగంటకాదు, అరనిటంలో తెస్తాను. సీటి రాసియ్యి" అంటూ జేబులోని పెన్ను తీసి అందించాడు. డాక్టరు రాసిచ్చిన చీటీ తీసుకుని సింహంలా జీపులో కూరికి పట్నంవైపు డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోయేడు.

తిరపతయ్య వెళ్ళిపోయాక రాజమ్మ మెల్లిగా డాక్టరుబాబు దగ్గిరికి వచ్చింది. "డాక్టరుబాబూ! నేను దిక్కుమాలిన దాన్ని! నాకున్న కాసింత దిక్కూ నా మారాజే! ఆణ్ణి నువ్వు రచ్చిస్తే మా ఇద్దరం నీ కాళ్ళకాడే పడివుండి, నీకు చాకిరీచేసి నీ ఋణం తీరుస్తుంటాం! ఆణ్ణి ఎలాగయినా బతికించు బాబూ!" అంటూ ప్రాధేయపడింది.


డాక్టరు సారధి రాజమ్మవేపు రెండు నిమిషాలు పరకాయించి చూసేడు.

రాజమ్మ మంచి యవ్వనంలోవుంది. మంచి పొంకంగా కూడా వుంది. మంచి బిగువులో కూడా వుంది! మహా చెడ్డ ఆపదలో కూడా వుంది! ఆపదలోవున్న వాళ్ళకంటె; యవ్వనంలో పొంకంలో, బిగువులో వున్నవాళ్ళమీద ఎక్కువ అనునయం చూపించాలనే తనసిద్ధాంతం జ్ఞాపకానికి వచ్చి సారధి రాజమ్మను భుజంమీద చెయ్యేసి అందంగా అనునయించేడు.

"రాజమ్మా! నువ్వు అనవసరంగా కంగారుపడకు! కంగారుపడినా ప్రయోజనంలేదు. నా తెలివితేటలన్నీ ఉపయోగించి నీ మొగుడికి మందిస్తాను. దానికోసం నువ్వు నా కాళ్ళదగ్గిర పడివుండవలసిన అవుసరంలేదు! అలా వెళ్ళి ఆ బెంచీమీద కూర్చో!" అంటూ మరి రెండుసార్లు భుజంమీద తడిమి పంపించేశాడు.

రాజమ్మ నిశ్శబ్దంగా రోదిస్తూ చీరకొంగు నోట్లోకుక్కుకొని బయటవరండాలోకి వెళ్ళిపోయింది.

నర్సు లోపను నీళ్ళు తీసుకొచ్చి దూదితో అద్ది గాయాలన్నీ క్లీన్ చేస్తూ "చాలా సివియర్ ఇన్జురీస్ డాక్టర్!" అంటూ మూడుసార్లు మాతితిప్పి ముద్దుముద్దుగా అంది. 'నువ్వు నా హృదయాన్ని సివియర్ గా గాయపరచి ఇందాకా పెట్టుకున్న ముద్దులకంటె ఈ ఇన్జురీస్




వాళ్ళకి ఎక్కువ బాధ కల్గిస్తున్నా యేమో, పాపం! అన్నంత ముద్దుగా అంది.

"నర్స్! నేనీ వూరు వచ్చేటప్పుడు నాతోపాటు ఒక 'మెడిసన్ ఛెస్ట్' తీసుకొచ్చాను గుర్తుందా?" అన్నాడు సారధి నర్స్ కేసి ఆత్రంగా ముఖంపెట్టి చూస్తూ.

"ఆ నల్ల 'ఛెస్ట్' కదూ?" అంది డాక్టర్ కళ్ళలోకి చూస్తూ. 'ఆ మెడిసన్ ఛెస్ట్ నలుపుదనంకంటె నీ అందమయిన కనుపాపల నలుపుదనం ఎంతో బావుంది సారధీ!' అనాలనుకుంది కాని అలా మాట్లాడ్డానికి అది సరియైన సమయం కాదేమో నన్న అనుమానంచేత ఊరుకుంది. "ఎగ్జాక్ట్లీ! అదే! అది ఎక్కడుందో, ఒక్కసారి తీసుకురా! ఇపుడు మనకు అవుసరమయిన ఇంజెక్షను బహుశః అందులో దొరకొచ్చు!" అన్నాడు.

స్టోరు గది వెదకి నాలుగు నిమిషాల్లోనే ఆ మందుల బేగ్ పట్టుకొచ్చింది నర్స్! అప్పుడే ఆరునెలలనుండి దాన్ని బయటకు తీసి వాడకపోవటం వలన బేగ్ నిండా ధూళి పేరుకుపోయివుంది. మూత తెరిచి అందులోని సీసాలన్నీ టేబిలుమీదకు ఒంపింది. గలగలమని శబ్దంచేస్తూ ఇంజెక్షను సీసాలు, బిళ్ళలు టేబిలుమీది గాజుపలకమీద పరుచుకున్నాయి. మందులతోబాటు ధూళి కూడా అద్దంమీద పరుచుకొంది.

సీసాలను దులుపుతూ తనకు కావల్సిన మందుకోసం ఆత్రంగా వెదకటం ప్రారంభించేడు డాక్టర్ సారథి! సీసాలమీద పేర్లు మాసిపోయి వుండటం వలన ప్రతి సీసా చూడటం అతనికి చికాకుగానే వుంది. అయినా, ఆ ఇంజెక్షను దొరికితే ఒకరి కయినా తొందరగా తెలివి రప్పించవచ్చు! ఒక ప్రాణిపోరానికయినా తొందరగా ఆయుధాన్ని అందించవచ్చు!! అందుకే ఆత్రంగా సీసాలన్నీ వెతుకుతున్నాడు.

అంతలోనే అతని ముఖం వికసించింది. అతని కనుల్లో వెయ్యివాట్లబల్బు వెలగలేదు కానీ, కనుపాపల వెనుక కొంత వెలుగు కనిపించింది.

అతనికి కావల్సిన మందు ఒకే ఒక సీసా దొరికింది. అందులో ఒకే ఒక మోతాదు మందుంది! అది ఒకే ఒక ఇంజక్షను చేయటానిక్కి సరిపోతుంది! దాన్ని ఎవరికో ఒకే ఒక పేషెంటుకి ఇవ్వాలి!

"నర్స్! సిరెంజి తీసుకురా!" అన్నాడు. నిజానికి అతనా మాటలు అనలేదు, అరిచేడు! నర్స్ గాభరాగా సిరెంజి తెచ్చి సారధికి అందించింది.

రెండు క్షణాల్లో సీసాలోని జీవం సిరెంజిలోకి దిగింది!!

ఆ ఇంజెక్షను ఇవ్వటానికి బయటకు నడుస్తూ ఒక్క క్షణం ఆగిపోయేడు డాక్టర్ సారధి!

ఇప్పుడు అతని ముందు ఆకాశమంత సమస్య నిలిచింది. కొంత సేపు ఆ సమస్య అతన్ని బాధ పెట్టింది!

ఆ బాధ, భయం అతన్ని ఆక్రమించగా అతని గుండెలు దడదడ కొట్టుకున్నాయి! ఎక్కడో మారు మూల అతన్న మనసు మూలిగింది!!

'ఇప్పుడీ ఇంజక్షను ఎవరికివ్వాలి?!'

ఊరి ప్రెసిడెంటు తిరపతయ్య కొడుక్కా?—

ఊళ్ళో అంట్లు తోముకునే రాజమ్మ మొగుడికా?—

ఎవరికివ్వాలి?!

గొప్పవాడి రెండో కొడుక్కా?—

బికారి దాని ఏకైక మొగుడికా?—

ఎవరికివ్వాలి?!

ధనవంతుడికా? దరిద్రుడికా?

ఎవరికివ్వాలి?!

'డాక్టరు బాబూ! నా కొడుకుని బతికిస్తే నా ఆస్తిలో సగం రాసిచ్చేస్తాను!' తిరుపతయ్య మాటలు చెవుల్లో వలయాలుగా తిరిగాయి!

'డాట్రుబాబూ! నా మా రాజుని బతికిస్తే నీ కాళ్ళకాడ పడి వుంటాం!'

రాజమ్మ అర్ధింపు కనుల ముందు కదిలింది.

మందు నింపిన సిరెంజి పట్టుకొని నీరసంగా కుర్చీలో కూలబడి పోయేడు సారధి! అతనికి రెండు క్షణాలసేపు ఏమీ పాలుపోలేదు! నిర్ణయం ఎలా తీసుకోవాలో అతనికి అర్థం కాలేదు. ఒక వంక తిరుపతయ్య డబ్బు రెండో వంక రాజమ్మ దైన్యం; రెండూ అతని కనుల ముందు నర్తించేయి. ఒక్క క్షణం కనులు మూసుకొని అంతలోనే ఏదో నిశ్చయానికి వచ్చిన వాడికి మల్లే లేచి యాంత్రికంగా గది బయటకు నడిచాడు డాక్టర్ సారధి!

కొద్దిక్షణాల్లోనే సిరంజిలోని మందు తిరపతయ్య కొడుకు నరాల్లోకి దిగిపోయింది!

సిరెంజి బయటకు లాగి తడబడే అడుగులతో వెనక్కి మరలి గదిలోకి వచ్చి కుర్చీలో దిగాలుగా కూలబడి పోయేడు సారధి!

సెకెన్లు నిమిషాలుగా మారుతున్నాయి!

నిముషాలు నత్తలా కదులుతున్నాయి!

తిరపతయ్య కొడుకులోని మార్పు కోసం కళ్ళు పత్తికాయల్లా చేసుకొని అటే చూస్తున్నాడు సారధి!

సుమారు పది నిముషాలు ...చి పోయాయి.

కాని సారధికి తాను ఆసించి ఫలితం తిరపతయ్య కొడుకులో కన్పిం...టం లేదు.

ఆ ఇంజెక్షను చాలా విలువయి...!

చాలా తక్కువ సమయంలో... అది ఫలితం చూపించాలి.

వాచీలోని ముల్లు వంక, తిరప...య్య కొడుకు వంక చూపులు మార్చి ...ర్చి చూస్తున్నాడు సారధి!

అతనిలో కొంత చలనం కన్...ంది అంతలోనే కాళ్ళు, చేతులు విపరీ...గా కొట్టుకోవటం ప్రారంభించేడు.

సారధి గాభరాగా వెళ్ళి ...ాడి పరీక్షించాడు.

క్షణ క్షణానికీ అది క్షీ...ంచి పోతోంది.

కాళ్ళు చేతులు విపరీతంగా ...ట్టుకుని ఒక్కసారిగా ఆగిపోయాయి!

తిరపతయ్య కొడుకు శాశ్వ...గా నిద్రలోకి జారిపోయేడు!!

సారధికి ఒడలంతా చెమటలు ప...ంది. ఈమందు తప్పక సత్ఫలితాన్ని ఇ...్వాలి! కాని, ఎందుకిలా జరిగింది? సారధ... ఏం పాలుపోలేదు! టౌను నుండి మందు ...చ్చే తిరపతయ్యకు తను ఏం సమా...నం చెప్పాలి?!

భారంగా తలపట్టుకొని కు...లో చతికిలబడి పోయేడు! ఎదురుగా ...బిలు మీద ఖాళీ ఇంజెక్షను సీసా ...నను వెక్కిరిస్తున్నట్టుంది. మెల్లగా ఆ సీ...ాను చేతిలోకి తీసుకొని దాని వంకే పి...గా చూస్తూ వుండి పోయాడు.

దాని మీద కనుపించిన అ...కెలు అతన్ని కలవర పెట్టాయి! సీసా ...బిల్ మీద ముద్రించిన విషంలాంటి నిజం ...తని నవనాడుల్నీ క్రుంగదీసింది. ఆ ...ందు 'ఎక్స్పైర్' అయి పోయింది!! ...న్న వాడాల్సిన తేదీ ఏనాడో ద...పో యింది. ఆలస్యం వలన అమృతం ...మయింది! విషమయిన అమృతం వికటించింది! వికటించిన విషం తన కసి తీర్చుకుంది.

సారధికి మతిపోయి నట్లయింది! అం...లోనే ఆవరణలో జీపు ఆగిన శ...ం విన్పించింది. తిరపతయ్య హడావుడిగా జీపు దిగి లోనికి వచ్చాడు. "ఇవిగో డాక్టర్!" అంటూ చేతిలోని రెండు మందుసీసాలు టేబిలు మీదవుంచి డాక్టరు ముఖంలోని కళలు చూసి ప్రాన్పడి పోయేడు.


సారధి తలవంచుకొని "నర్స్! ఈ మందు సిరెంజిలోకి ఎక్కించు! రాజమ్మ మొగుడికి ఇంజెక్షను ఇద్దాం!" అన్నాడు నీర్సంగా.

సారధి చెప్పిన అరగంట ముగియటానికి ఇంకా అయిదు నిముషాలు పైముంది.

* * *

(ఒక హాస్పిటల్‌లో ఒకే ఒక సూది మందు వుంది! ఇద్దరు పేషెంట్లువున్నారు! ఆ మందు ఎవరికివ్వాలి? ఇస్తే ఫలితాలు ఎలా వుంటాయి? – కథరాయొచ్చు"– అన్న శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి గారి సలహాకు కృతజ్ఞతలతో)

★★★




## నవ్వుకోండి

(కర్టెసీ: 1965 జనవరి జ్యోతి!)

ఒకాయన టాక్సీ ఎక్కి రోడ్లన్నీ తెగతిరిగి చివరికి డబ్బు ఇవ్వలేనని తెలుసుకొన్నాడు. ఓ చోట "అప్పు ఇక్కడ దిగిపోతా" నన్నాడు. టాక్సీ ఆగింది.

"నీ దగ్గర అగ్గిపెట్టె వుందా? పోనీ టార్చ్‌లైట్."

"లేవండీ ఏం?"

"వెనకసీటులో ఒక వందరూపాయల నోటు పడిపోయింది. మడతెట్టి చేత్తో పట్టుకొన్నాను. ఇంతలోకే ఏమైందో; శ్వేతకాలి ఉండు; ఆ సిగరెట్ల కొట్లో అగ్గిపెట్టె కొని తెస్తాను" అని వెళ్ళాడు ఆసామీ.

అతను అగ్గిపెట్టె తెచ్చేసరికి అత ననుకొన్నట్లుగానే అక్కడ టాక్సీ లేదు: ఆ డ్రయివరూ లేడు!!